


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు




## డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణ రాజు



ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘు రామకృష్ణరాజు పేరును సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఉపసభాపతిని అధికార కూటమి ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు.



## ప్రజల్లో ఉండండి.. ప్రజలతోనే ఉండండి!

- ఎమ్మెల్యేలందరినీ 2029లో మళ్లీ గెలిపించుకుంటా..
- ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ప్రతి సెగ్మెంట్‌లో ఇండస్ట్రియల్ పార్కులు
- టూరిజం అభివృద్ధికి డాక్యుమెంట్లు సిద్ధం చేయాలి
- గత ఐదేళ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను గాడిన పెట్టాం...
- ఇక వేగం పెంచాల్సిన తరుణం ఆసన్నమైంది
- ఉచిత ఇసుక అమలు బాధ్యత ఎమ్మెల్యేలదే
- అక్రమాలు నా దృష్టికి తెస్తే కఠిన చర్యలు తీసుకుంటా
- ఎన్డీయే శాసన సభా పక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- బాబు ఆలోచనలను ముందుకు తీసుకెళ్తామన్న డిప్యూటీ సీఎం

5

# పెట్టుబడుల పరవళ్లు!



2

- ప్రభుత్వ నూతన పాలసీలు సత్ఫలితాలిస్తున్నాయి
- భారీ ప్రాజెక్టులకు ఎస్కార్ట్ ఆఫీసర్లుగా ఐఏఎస్‌లు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీ కేంద్రం
- రిలయన్స్‌తో సీబీజీ ఒప్పందం చారిత్రాత్మకం
- సీఎం నారా చంద్రబాబు స్పష్టీకరణ
- ఏపీలో రూ.65 వేల కోట్లతో రిలయన్స్ ఒప్పందం
- ప్రాజెక్టుతో రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయం
- 2.5 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



## నేర్చుకుంటేనే రాణింపు

- ప్రభుత్వ బిల్లులు, పాలసీలను స్టడీచేయండి
- ప్రభుత్వ శాఖలపై అవగాహన అవసరం
- అప్పుడే.. మీ సెగ్మెంట్‌కు ఏమైనా చేయగలుగుతారు
- పనిచేసేనవాడే గెలుపు సాధించగలుగుతాడు
- బూతులు మాట్లాడితే ప్రజలు హర్షించరు..
- సమస్యల పరిష్కారానికి సభలు వేదికవ్వాలి
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చంద్రబాబు సూచన
- అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాలపై వర్క్ షాప్
- బడ్జెట్ పై పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ప్రజెంటేషన్

2

## యురేనియం తవ్వకాలు ఆపేయండి

### - సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం లభ్యత, పరిశోధన కోసం బోర్ల తవ్వకాల ప్రక్రియను ఆపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యురేనియం తవ్వకాలు ఆపేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రజల ఆందోళనల దృష్ట్యా తవ్వకాలు నిలిపివేయాలని సీఎం ఆదేశించారు. ప్రజల ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని ఇక మీదట ఈ అంశంపై ఎలాంటి ప్రక్రియ కొనసాగకూడదని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.





## అసెంబ్లీ చీఫ్ విప్‌గా జీవీ

## మండలి చీఫ్ విప్‌గా పంచుమర్తి

- అసెంబ్లీలో విప్‌లుగా 15 మంది
- టీడీపీ -11, జనసేన-3, బీజేపీ-1
- మండలిలో ముగ్గురు విప్‌లు
- టీడీపీ-2, జనసేన-1

5లో

## గురి పెడితే..పెట్టుబడులు రావాల్సిందే!



- ఫలించిన మంత్రి లోకేష్ మంత్రాంగం
- యువనేత కృషితో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి
- ఏపీలో రిలయన్స్ రూ.65 వేల కోట్ల పెట్టుబడులు
- సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం

4

## ఇది చారిత్రాత్మకం!

- బయో ఇంధన రంగంలో రిలయన్స్ భారీ పెట్టుబడులపై మంత్రి లోకేష్ హర్షం
- ఏపీ ప్రజలు, పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం పెరిగిందని సంతోషం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు రిలయన్స్ పెట్టుబడులే నిదర్శనమని ఉద్ఘాటన
- రిలయన్స్ అధినేతలు ముఖేష్, అనంత్ అంబానీలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేష్

4

## గురుతర బాధ్యత అప్పగించారు

- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ధన్యవాదాలు

6

## మతిలేని జగన్.. సిగ్గులేని బుగ్గన..!

- టీడీపీ పాలనలో ఆదాయం పెరిగి..అప్పులు తగ్గాయి
- వైసీపీ పాలన అంతా అప్పుల కుప్పే
- బడ్జెట్‌పై వైసీపీ నేతల పిచ్చి ప్రేలాపనలు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం

7

## నమ్మిన ప్రజలను దగా చేసిన వైసీపీ

- అసెంబ్లీకి ఎగనామం.. ఓటేసిన 1.32కోట్ల మందికి ద్రోహమే
- జగన్ మానసిక పరిస్థితి సరిగాలేదు
- చక్కబడేవరకు వైసీపీ బాధ్యతలు భారతీరెడ్డికి అప్పగిస్తే మేలు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి ధ్వజం

7

## కసాయిలుగా మారిన కొడుకు, కోడలు

- వృద్ధురాలిపై దౌర్జన్యం చేసి దవడపళ్ళు రాలగొట్టారు
- టీడీపీ కేంద్రకార్యాలయంలో బాధితురాలి ఫిర్యాదు
- ఆర్కే రోజా, ధనుంజయరెడ్డిల నిర్వాకానికి రెండు ప్రాణాలు బలి
- అర్జీలు స్వీకరించిన (ఏపీటీడీసీ) ఛైర్మన్ నూకసాని బాలాజీ, లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు

6

చైతన్యరథం

# నేర్చుకుంటేనే రాణింపు

- ప్రభుత్వ బిల్లులు, పాలసీలను స్టడీచేయండి
- ప్రభుత్వ శాఖలపై అవగాహన అవసరం
- అప్పుడే.. మీ సెగ్మెంట్‌కు ఏమైనా చేయగలుగుతారు
- పనిచేసినవాడే గెలుపు సాధించగలుగుతాడు
- వినూత్న ఆలోచనలు ప్రభుత్వంతో పంచుకోండి
- బూతులు మాట్లాడితే ప్రజలు హర్షించరు..
- సమస్యల పరిష్కారానికి సభలు వేదికవ్వాలి
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చంద్రబాబు సూచన
- అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాలపై వర్క్ షాప్
- బడ్జెట్ పై పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ప్రజెంటేషన్



అమరావతి(చైతన్యరథం): ఏస్థాయి రాజకీయ నాయకుడైనా నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలి. తెలుసుకుంటూనే ఉండాలి. అప్పుడే రాజకీయాల్లో రాణించగలుగుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. గతంలో ఒక సబ్జెక్టుపై ఎంత సమయమైనా చర్చించేవాళ్లమని, రానురాను ఎమ్మెల్యేలకు సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందన్నారు. ఇది మంచిది కాదంటూనే, నిరంతరం నేర్చుకోవాలి. తెలుసుకోవాలని సూచించారు. 'ఇక్కడ ఇప్పుడు ఎవరు ఏ సబ్జెక్టు మట్లాడుతున్నారో నేనుకూడా నోట్ చేసుకుంటున్నారు. శాఖల్లో ఏం జరుగుతుందో అవగాహన లేకపోతే నియోజకవర్గానికి ఏం అవసరమో తెలియకుండా పోతుందని హెచ్చరించారు. అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో మంగళవారం వర్క్‌షాప్ జరిగింది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలని, మంచి ఆలోచనలు సభలో పంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలంటూనే.. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వాములను చేయనున్నట్టు ప్రకటించారు. ప్రజలు మనపై అనేక ఆశలు, నమ్మకం పెట్టుకున్నారని.. వారి సమస్యలపై సభలో చర్చించినపుడే అర్థవంతమైన సభ అవుతుందన్నారు. 'నేను 1978లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచాను. 1980లో మంత్రి అయ్యాను. ఇప్పటికి 9సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. 4 సార్లు సీఎం అయ్యాను. వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుంది. మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. చాలా మంది కొత్త వ్యక్తులు ఎమ్మెల్యేలుగా వచ్చారు. టీడీపీ నుండి 61మంది, జనసేన నుండి 15మంది, బీజేపీ నుండి నలుగురు, వైసీపీనుండి నలుగురు ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు. మొత్తం 84 మంది కొత్తవారు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండోసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు 30 మంది టీడీపీ నుంచి ఉన్నారు. ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసెడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌లో వచ్చేవి. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారమయ్యే దాకా టెక్నాలజీ వచ్చింది. ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్ళం సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తాం. ఈ పాలసీలు ప్రజాజీవితంలో మార్పులు తెస్తాయి. గతంలో కొందరు ఎమ్మెల్యేలను విదేశాలకు పంపి ఆయా దేశాలు సాధించే ఫాస్ట్ గ్రోత్ రేట్ గురించి స్టడీ చేయించాం. మనం తెచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయి' అని సీఎం చంద్రబాబు అవగాహన కల్పించారు.

'బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం. అసెంబ్లీలో నాడు ఎన్టీఆర్, సుందరయ్య ఏం మాట్లాడారో ఇప్పుడు పుస్తకాల రూపంలో వస్తున్నాయి. కేంద్రం కూడా ఎంపీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు పెడుతోంది. మీ నాలెడ్జ్, వినూత్న ఆలోచనలను సభలో పంచుకుంటే తప్పకుండా వినియోగించుకుంటాం. కేంద్ర బడ్జెట్‌లో కూడా ఏవిధమైన నిధుల కేటాయింపులున్నాయో స్టడీ చేసుకుంటే మీకు ఉపయోగపడుతుంది. పని చేయాలన్న ఆసక్తి మీలోవుంటే ఏదైనా సాధ్యమే. మీరంతా ఆదర్శవంతమైన ఎమ్మెల్యేలుగా ఉండాలి. సభలో ప్రతిపక్షం లేదు కదా మనకేముంది అని అనుకోవద్దు. వాళ్లకు బాధ్యత లేదు. కానీ మనకుంది. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం' అని చంద్రబాబు సూచించారు. 'ప్రజలకు ఏం అవసరమో, ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక. అసెంబ్లీకి మేము పంపిన ప్రతినిధి మా కోసం ఏం మాట్లాడుతున్నారని ప్రజలు ఎప్పుడూగమనిస్తారు. సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో స్వాగతించరు. గతంలో అదే జరిగింది. విజన్-2047పై మీ అందరి అభిప్రాయాలు తెలియజేయండి. మంచి చర్చ, సమస్యల పరిష్కారానికి శాసన సభ, శాసన మండలి ఇకపై వేదికగా నిలవాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు.



---

- ప్రభుత్వ నూతన పాలసీలు సత్ఫలితాలిస్తున్నాయి
- భారీ ప్రాజెక్టులకు ఎస్కార్ట్ ఆఫీసర్లుగా ఐఏఎస్‌లు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీ కేంద్రం
- రిలయన్స్‌తో సీబీజీ ఒప్పందం చారిత్రాత్మకం
- సీఎం నారా చంద్రబాబు స్పష్టీకరణ
- ఏపీలో రూ.65 వేల కోట్లతో రిలయన్స్ ఒప్పందం
- ప్రాజెక్టుతో రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయం
- 2.5 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

# పెట్టుబడుల పరవళ్లు!



అమరావతి (చైతన్య రథం): పెట్టుబడుల సాధనలో ఏపీ జోరు మీదుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన పారిశ్రామిక పాలసీలు సత్ఫలితాలు ఇస్తున్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఏపీలో రూ.65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఒప్పందం చేసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ జరిగింది. ఈ ఒప్పందంతో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ద్వారా రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయంతోపాటు 2.5 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేటి ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. పెట్టుబడులకు రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీ కేంద్రంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి భారీ ప్రాజెక్టులకు ఎస్కార్ట్ ఆఫీసర్లుగా ఐఏఎస్ అధికారులను నియమించి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేగంగా ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ మంగళవారం ఇంధన శాఖతో చేసుకున్న ఒప్పందాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ట్రాన్స్‌కో జాయింటు మేనేజింగ్ డైరెక్టర్ కీర్తిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమిస్తున్నామని సీఎం తెలిపారు. రిలయన్స్‌తో ఒప్పందం సంతోషకర మని, 500 సిబిజి ప్లాంట్లు మూడేళ్లలో ఏర్పాటవుతాయ న్నారు. ఒక్కో ప్లాంట్ రూ.130 కోట్లతో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు... 2.5లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని సీఎం వివరించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు... పర్యావరణానికి మేలు జరుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున సాలిడ్ వేస్ట్‌ను ప్లాంట్స్‌కు ఇస్తామని... వాటి ద్వారా కూడా గ్యాస్ ఉత్పత్తి చేయాలని సీఎం సూచించారు. మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ద్వారా కూడా ఉత్పత్తి సాధ్యమయ్యేలా ప్లాంట్ల నిర్మాణం చేపడతామని రిలయన్స్ ప్రతినిధులు తెలిపారు. 'క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 తెచ్చాం. దీని ద్వారా రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నామని, క్లీన్ ఎనర్జీపై యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని సీఎం వివరించారు. క్లీన్ ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలు తెస్తుందని, సోలార్, విండ్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ కోసం వెళ్తున్నామని సీఎం అన్నారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనేది మా నినాదమని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆవిష్కరణలు తీసుకువస్తామని తెలిపారు. రిలయన్స్‌లాంటి సంస్థలు దీనికి సహకరించాలని కోరారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు మంత్రి లోకేష్ సబ్ క్యాబినెట్ ఛైర్మన్‌గా ఉన్నారని... ఆ బాధ్యతను నెరవేర్చే క్రమంలో నేటి ఒప్పందం కీలక ముందడుగన్నారు. మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, టీజీ భరత్‌లు వేగంగా నిర్ణయాలు తీసుకుని ప్రాజెక్టు ఒప్పందం జరగడానికి దోహదపడ్డారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

## ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




# ఎన్‌టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు

1. ఎన్‌టీఆర్ ట్రస్ట్ ద్వారా గత 26 సం॥రాల్లో 11,372 ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 19,07,443 మంది ప్రజలకు ఉచిత వైద్యం అందించారు.
2. రక్తనిధి కేంద్రాల ద్వారా 83,582 యూనిట్ల రక్తాన్ని సేకరించి అత్యవసర సేవల నిమిత్తం అందించారు.
3. ప్రకృతి విపత్తుల్లో 20 లక్షల మందికి సాయం అందించారు.

కార్యకర్తల సంక్షేమం కోసం...

4. ప్రమాద బీమా... 5033 మందికి... రూ.100 కోట్ల 66 లక్షలు
5. సహజ మరణం, ఇతర సమస్యలకు... 4,874 మందికి... రూ.18 కోట్లు
6. విద్యార్థుల చదువు కోసం... 1670 మందికి రూ.2 కోట్ల 35 లక్షలు
7. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు సాయం... 180 మంది
8. ఎన్‌టీఆర్, ఇతర విద్యా సంస్థల ద్వారా 4,732 మందికి సాయం






చైతన్యరథం





# ఇది చారిత్రాత్మకం!

- బయో ఇంధన రంగంలో రిలయన్స్ భారీ పెట్టుబడులపై మంత్రి లోకేష్ హర్షం
- ఏపీ ప్రజలు, పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం పెరిగిందని సంతోషం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు రిలయన్స్ పెట్టుబడులే నిదర్శనమని ఉద్ఘాటన
- రిలయన్స్ అధినేతలు ముఖేష్, అనంత్ అంబానీలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఐదునెలల్లోనే రిలయన్స్ ఎనర్జీ సంస్థ బయో ఇంధన ప్రాజెక్టులో రూ.65వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో బయో ఇంధన ప్రాజెక్టుకు సంబంధించి రిలయన్స్ ప్రతినిధులు, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారుల మధ్య మంగళవారం అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తాను ముంబయిలో రిలయన్స్ చైర్మన్ ముఖేష్ అంబానీ, రిలయన్స్ ఎనర్జీ అధినేత అనంత్ అంబానీతో చర్చలు జరిపిన 30 రోజుల్లోనే ఒప్పందం జరగడం చారిత్రాత్మకమైన ఘట్టమన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలకు ఈ ఒప్పందం ఊతమిస్తుందని చెప్పారు. ఇప్పటివరకు ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ బయోఫ్యూయల్ ప్రాజెక్టు వేగవంతంగా అమలైందని, రాష్ట్రంలో రిలయన్స్ ఏర్పాటుచేయబోయే ప్రాజెక్టు ఆ రికార్డును బద్దలు కొడుతుందని తెలిపారు.

డిసెంబర్ 28న ప్రకాశం జిల్లా కనిగిరిలో తొలి బయో ఇంధన ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుగుతుందని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 500 ప్లాంట్ల ఏర్పాటు పూర్తిచేస్తారని చెప్పారు. తొలిదశ ప్రాజెక్టు వచ్చే ఏడాది డిసెంబర్ 28నాటికి (ఏడాదిలో) పూర్తిచేస్తామని రిలయన్స్ ఎనర్జీ ఏపీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... రిలయన్స్ బయో ఇంధన ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. రిలయన్స్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ఏపీ ప్రజలతోపాటు పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న తమ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు అవుతున్నందుకు రిలయన్స్ అధినేతలు ముఖేష్ అంబానీ, అనంత్ అంబానీలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# గురి పెడితే.. పెట్టుబడులు రావాల్సిందే!

- ఫలించిన మంత్రి లోకేష్ మంత్రాంగం
- యువనేత కృషితో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి
- ఏపీలో రిలయన్స్ రూ.65 వేల కోట్ల పెట్టుబడులు
- సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం

అమరావతి (చైతన్యరథం): గురి పెడితే ఎర పడాల్సిందే.. ఇది ఇటీవల విడుదలైన ఒక హిట్ సినిమాలో పాపులర్ డైలాగ్. అయితే.. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురి పెడితే పెట్టుబడులు రావాల్సిందే అనే విధంగా ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలు భారీ పెట్టుబడులతో ఏపీకి వస్తున్నాయి. హడావుడి కనిపించదు. హంగు, ఆర్భాటాలు ఉండవు. అధికార దర్పానికి ఆమడ దూరం. నిశ్శబ్దంగా తన పని తాను చేసుకుపోతూ.. ఒక్కడే సైన్యం మాదిరిగా పనిచేస్తూ.. మంత్రి లోకేష్ రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెస్తున్నారు. లోకేష్ తెరవెనుక మంత్రాంగం నడిపిస్తున్న తీరు తలలు పండిన రాజకీయ నేతలను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే ఏకైక ధ్యేయంగా మంత్రి లోకేష్ సాగిస్తున్న మహాయజ్ఞం కారణంగా ప్రఖ్యాత సంస్థలు ఒక్కొక్కటిగా ఏపీలో భారీ పెట్టుబడులకు ముందుకొస్తున్నాయి. ఈ క్రమంలో మొన్న ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్స్, నిన్న టాటా పవర్, నేడు రిలయన్స్ ఇండస్ట్రీస్ రాష్ట్రానికి వచ్చేందుకు అంగీకారం తెలిపాయి.

## 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా..

రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉద్యోగాల కల్పన సబ్‌కమిటీ చైర్మన్‌గా మంత్రి లోకేష్ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారు. లోకేష్ అమెరికా పర్యటనకు ముందు ముంబయిలో రిలయన్స్ సంస్థతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయి. లోకేష్ కృషితో రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ముందుకొచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.. గుజరాత్ తర్వాత ఇంత పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టటం ఏపీలో మాత్రమే కావటం విశేషం. ఏపీలో రిలయన్స్ సంస్థ 500 అధునాతన బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతోంది. అమెరికా పర్యటనకు ముందు మంత్రి లోకేష్ ముంబయిలో పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. ఆ సమయంలో రిలయన్స్ చైర్మన్ ముకేష్ అంబానీ,



రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తున్న అనంత్ అంబానీని కూడా కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి అనంత్ అంబానీ, మంత్రి లోకేష్ నడుమ ఆనాడే అవగాహన కుదిరింది. రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్‌మ్యాప్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో అమరావతిలో మంగళవారం ఏపీ పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఉద్యోగాల కల్పన సబ్‌కమిటీ చైర్మన్‌గా మంత్రి లోకేష్ కృషితో ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో 40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు వచ్చింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ కోసం ఎటువంటి హడావుడి లేకుండా చాపకింద నీరులా మంత్రి లోకేష్ చర్చలు జరుపుతున్న తీరుపై దేశవ్యాప్తంగా పరిశ్రమ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. స్టీల్ దిగ్గజం ఆదిత్య మిట్టల్‌తో ఒక్క వీడియో కాన్ఫరెన్స్‌తో 1.4 లక్షల కోట్ల పెట్టుబడిని ఖరారు చేయడం, తాజాగా రిలయన్స్‌తో పెట్టుబడులపై ఎంఓయూ కుదరటంపై ఏపీ పరిశ్రమ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,50,000 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పెట్టుబడులు తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ పక్కా ప్రణాళికతో వ్యూహ రచన చేశారు. క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రయత్నిస్తోందని తెలుసుకున్న నారా లోకేష్... వారిని రాష్ట్రానికి రప్పించేందుకు ఒక మిషన్ మోడ్‌లో పనిచేశారు. ముంబయిలో చర్చల తర్వాత కేవలం 30 రోజుల వ్యవధిలోనే పెట్టుబడులు కార్యరూపం దాల్చాయి. ఏపీ ప్రభుత్వ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఈ పెట్టుబడులే నిదర్శనం. అనేక ప్రోత్సాహకాలతో ఏపీ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు తీసుకువచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు మంత్రి లోకేష్ నిర్విరామంగా కృషి చేస్తున్నారు.

# కసాయిలుగా మారిన కొడుకు, కోడలు

## వృద్ధురాలిపై దౌర్జన్యం చేసి దవడపళ్ళు రాలగొట్టారు - టీడీపీ కేంద్రకార్యాలయంలో బాధితురాలి ఫిర్యాదు

- ఆర్కే రోజా, ధనుంజయరెడ్డిల నిర్వాకానికి రెండు ప్రాణాలు బలయ్యాయని టూరిజం ఉద్యోగుల ఆవేదన
- కౌలుకు పొలం తీసుకుని.. దొంగ రిజిస్ట్రేషన్‌తో భూమిని అమ్మేశారంటూ వృద్ధురాలి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన (ఏపీటీడీసీ) చైర్మన్ నూకసాని బాలాజీ, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు



మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన ఆలపాటి భారతి నేతల ముందు ఆవేదన వ్యక్తం చేసింది. రాలిన దవడ పళ్లను నేతలకు చూపిస్తూ.. తన మీద జరిగిన దాడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవడంలేదని వాపోయింది. తన కొడుకు, కోడలికి బుద్ధి చెప్పి తనకు న్యాయం చేయాలని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజా వినతులు స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి వేడుకుంది. అర్జీని స్వీకరించిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) చైర్మన్ నూకసాని బాలాజీ, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావులు విచారించి తగిన న్యాయం జరిగేలా చూస్తామని బాధితురాలికి హామీ ఇచ్చారు. స్థానిక పోలీసులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

మాజీ మంత్రి ఆర్కే రోజా, నాడు సీఎం పేషీలో ఉన్న ధనుంజయరెడ్డి తాలూకా మనుషులకి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు..తమపై దొంగలుగా ముద్ర వేసి తమ ఉద్యోగాలను అన్యాయంగా తొలగించారని విజయవాడ భవానీ ఐల్యాండ్ లో గతంలో పనిచేసిన ఉద్యోగులు టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ముందు వాపోయారు. తప్పు చేసిన అధికారులను రక్షించేందుకు తమను బలిచేశారన్నారు. తాము చిన్న ఉద్యోగులమని.. ఉద్యోగం పోయిన బాధలో పరిచర్ల రవీంద్ర అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మనస్తాపంతో ఆరోగ్యం క్షీణించి కత్తిరాశెట్టి రావిబాబు మరణించాడని చెప్పారు. తమకు ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

అనంతపురం రూరల్ మండలం రాజీవ్ కాలనీకి చెందిన శ్రీ కాశీనాయన సేవాసమితి సభ్యుడు కె నాగేంద్ర విజ్ఞప్తి చేస్తూ.. ఆశ్రమం తరపున నిత్యాన్నదానం స్థలాన్ని పలువురు ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారని.

కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తమ వద్ద రూ.7,50,000 లు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా షేక్ జీనత్ అమన్ అనే వ్యక్తి తమను మోసం చేశాడని.. అతనిపై చర్యలు తీసుకుని తమ డబ్బులు ఇప్పించాలని వేడుకున్నాడు.

తమ భూమిని పాపాని వీరరాఘవయ్య అయన కుమారులకు కౌలుకు ఇస్తే తమకు తెలియకుండా దొంగ రిజిస్ట్రేషన్‌తో అమ్మేసుకున్నారని మచిలీపట్నానికి చెందిన యక్కల లక్ష్మీకుమారి వాపోయారు. వారిపై చర్యలు తీసుకొని తమ భూమిని తమకు ఇప్పించాలని వేడుకున్నారు.

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామ రైతులు విజ్ఞప్తి చేస్తూ. వాగుపొలాన్ని బొద్దు పులయ్య అనే వ్యక్తి ఆక్రమించుకుని పాసు పుస్తకాలు తెచ్చుకుని రైతులకు దారిలేకుండా ఇబ్బంది పెడుతున్నాడని.. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తమ సమస్యను పరిష్కరించాలని పలువురు రైతులు వేడుకున్నారు.

ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం గ్రామానికి చెందిన మండలపు రామాంజనేయులు విజ్ఞప్తి చేస్తూ.. తాము గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనుల బిల్లులు ఇప్పటికీ రాలేదని తమకు రావాల్సిన బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.











# గురుతర బాధ్యత అప్పగించారు

- సమర్థవంతంగా నిర్వహిస్తా
- నాపై నమ్మకం ఉంచిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు
- అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీ చీఫ్ విప్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు అప్పగించిన గురుతర బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి చూపుతానని సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో కీలకమైన బాధ్యతలు ఇచ్చిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చీఫ్ విప్‌గా అసెంబ్లీ సజావుగా సాగేలా తన బాధ్యతలు నిర్వర్తిస్తానన్నారు. తనకు పదవి ఇవ్వడం ద్వారా కష్టపడే వారికి తెలుగుదేశం పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైందని సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి చీఫ్ విప్ నియామకంపై అధికారికంగా ప్రకటన వచ్చిన అనంతరం మీడియాతో జీవీ మాట్లాడారు . ఇదే సందర్భంగా టీడీపీలో విప్‌లుగా పదవులు అందుకున్న బెందాళం అశోక్, బొండా ఉమామహేశ్వరరావు, దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, థామస్, తోయక జగదీశ్వరి, కాలవ శ్రీనివాసులు, రెడ్డప్పగారి మాధవీ రెడ్డి, గణబాబు, తంగిరాల సౌమ్య, యార్లగడ్డ వెంకట్రావు, జనసేన అసెంబ్లీ విప్‌లుగా నియమితులైన ఆరవ శ్రీధర్, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, బీజేపీ నుంచి విప్‌గా ఎంపికైన ఆదినారాయణ రెడ్డిలకు జీవీ ఆంజనేయులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే శాసనమండలి చీఫ్ విప్ గా నియమితులైన పంచుమర్తి అనురాధ, విప్‌లుగా నియమితులైన కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, జనసేన నుంచి విప్‌గా నియమితులైన హరిప్రసాద్‌కు అభినందనలు



తెలియజేశారు. అందరం కలిసి కట్టుగా సమన్వయం చేసుకుంటూ చట్టసభల గౌరవం పెంచుతామని మాట ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ నాయకత్వంలో అందరం కలసి సమష్టిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా కలిసి పనిచేస్తామని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు.

# నమ్మిన ప్రజలను దగా చేసిన వైసీపీ

- అసెంబ్లీకి ఎగనామం..ఓట్లు వేసిన 1.32కోట్ల మందికి ద్రోహమే
- జగన్ మానసిక పరిస్థితి సరిగాలేదు
- చక్కబడేవరకు వైసీపీ బాధ్యతలు భారతీరెడ్డికి అప్పగిస్తే మేలు
- ఆక్వా డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ ఆనం వెంకట రమణా రెడ్డి ధ్వజం



అమరావతి (చైతన్యరథం) : అసెంబ్లీకి వెళ్లకుండా ఓట్లు వేసిన 1.32కోట్ల మంది ప్రజల నమ్మకాన్ని వైసీపీ నాయకులు వమ్ము చేశారని టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి, ఆక్వాబోర్డు చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆనం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకపోవడం.. వారికి ఓట్లేసి గెలిపించిన ప్రజలను మోసం చేయడమే అవుతుదన్నారు. 2024 ఎన్నికల్లో 39.37శాతం ఓట్లు వైసీపీకి వచ్చాయి. వారందరి నమ్మకాన్ని జగన్‌రెడ్డి వమ్ము చేశారు. 1.32కోట్ల మంది ఓట్లు వేస్తే, వాళ్ల వాణి వినిపించే, ఓట్లేసిన ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే బాధ్యత జగన్‌పై, వైసీపీ ఎమ్మెల్యేలపై ఉంది. అయినా వారు అసెంబ్లీకి వెళ్లడంలేదు. 2019లో ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాపై జగన్ చేసిన వ్యాఖ్యలు ఆయన మరచిపోయినా, ప్రజలు మరచిపోలేదు. జగన్‌కు ఏ అర్హత ఉందని ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ఆనం ప్రశ్నించారు.

**సౌకర్యాలు వదులుకోవాలి**

ఎన్నికల సమయంలో రాజకీయాల్లో పార్టీలు శత్రువులుగా పోరాడాలన్నారు. ఆ తర్వాత మిత్రులుగా ఉండాలనే జ్ఞానం జగన్‌కు లేదు. 2024 ఎన్నికల్లో జగన్ మినహా మిగిలిన వైసీపీ 10మంది ఎమ్మెల్యేలకు 8,93,333 ఓట్లు వచ్చాయి. ఎన్నికైన నాయకులు తమ వాణిని శాసనసభలో వినిపిస్తారనే ఉద్దేశంతో ప్రజలు ఓట్లు వేశారు. 8.93లక్షల మంది ప్రజల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాల్సిన బాధ్యత వైసీపీ ఎమ్మెల్యేలకు ఉంది. అసెంబ్లీకి రాకపోయినా, ప్రజల గురించి మాట్లాడకపోయినా గ్యాస్, కరెంట్, కేబుల్, ఇంటర్నెట్, ల్యాండ్ ఫోన్, మొబైల్, పెట్రోల్, మందులు, ఏసీ ఫస్ట్ క్లాస్ ట్రైన్ టిక్కెట్లు, గన్ మ్యాన్, అటెండర్లు ఇవన్నీ జగన్‌కు ఆయన పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలకు ఉచితంగా ఎందుకు ఇవ్వాలి. వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్మోహన్ రెడ్డికి నిజంగా నీతి, నిజాయితీ గలవారైతే తమకు జీతాలు, గన్ మ్యాన్లు, ఇతర సదుపాయాలు ఏమీ వద్దు అని స్పీకర్ కు లేఖ రాసి వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. వైసీపీ ఎమ్మెల్యేలు తమకు ఓట్లు వేసిన ప్రజల కోసం అసెంబ్లీకి వచ్చి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రజల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలి. జనం ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. ఓడిపోయిన తర్వాత జగన్మోహన్ రెడ్డికి మానసిక పరిస్థితి బాగోలేక పోవడంవల్ల ప్రెస్ మీట్‌లో వింతవింతగా ప్రవర్తిస్తున్నాడు. ఏదేదో మాట్లాడుతున్నాడు. జగన్మోహన్ రెడ్డిని వెంటనే లండన్‌లోని మెంటల్ ఆసుపత్రికి పంపించి, ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించి బాగుచేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరుతున్నా. జగన్మోహన్ రెడ్డి మానసిక స్థితి బాగుపడేవరకు వైఎస్ భారతీరెడ్డిని వైసీపీ అధ్యక్షురాలిగా నియమించాలని వైసీపీ నేతలు, కార్యకర్తలను కోరుతున్నా. జగన్ స్థానంలో వైఎస్ భారతీరెడ్డిని ఎమ్మెల్యేగా నిలబెట్టి ప్రజా సమస్యలపై మాట్లాడించాలని ఆనం సలహా ఇచ్చారు.

**వర్రాపై భారతీరెడ్డి స్పందించాలి**

చంద్రబాబు రాష్ట్ర స్థితిగతులను మార్చేందుకు అనేక కంపెనీల ద్వారా పెట్టుబడులు తెస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో వైసీపీ ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. సోషల్ మీడియా సైకో వర్రా రవీంద్రారెడ్డి.. వైఎస్ భారతీరెడ్డి పీఏ కాకపోతే ఇప్పటికైనా ఆమె స్పందించాలి.

టీడీపీ మహిళా నాయకురాళ్ల ఫొటోలను మార్ఫింగ్ చేసినట్లు.. భారతీరెడ్డి పిల్లల ఫోటోలు, ఆమె ఫోటోలు మార్ఫింగ్ చేస్తే ఆ బాధ ఏంటో ఆమెకి అర్థమవుతుంది. మహిళల విషయంలో అనుచితంగా వ్యవహరిస్తే మా నాయకుడు చంద్రబాబు ఊరుకోరు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సిగ్గూ, శరం వదిలేసి వర్రా రవీంద్రారెడ్డిని వెనకేసుకొస్తున్నాడు. మాజీ ఏజీ పొన్నవోలు సుధాకర్ కూడా వర్రా రవీంద్రారెడ్డి మంచోడు, నీతి, నిజాయితీ ఉన్న వ్యక్తి అని మాట్లాడడం సిగ్గుచేటు. వైసీపీ పాలనలో ఉన్నతస్థాయి పోలీసు అధికారులు కూడా ఏకపక్షంగా వ్యవహరించారు. కూటమి పాలనలో అలాంటి పరిస్థితి లేదు. జగన్ అడ్డగోలుగా సంపాదించిన ఆస్తుల గురించి కుటుంబ సభ్యులు రోడ్డెక్కి కుటుంబం పరువు తీసుకుంటున్నారని ఆనం దుయ్యబట్టారు.

**చంద్రబాబు, లోకేష్‌కు ధన్యవాదాలు**

కాటా తనను గత ఐదేళ్లుగా వెన్నంటి ప్రోత్సహించిన పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రి, యువనేత నారా లోకేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా అభిమానులకు ఆనం వెంకట రమణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు అవసరాలకు వాడుకుని మనుషులను వదిలేస్తాడని అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులు.. తనకు వచ్చిన ఆక్వా డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ పదవిని చూసైనా అభిప్రాయం మార్చుకోవాలని వెంకటరమణారెడ్డి హితవు పలికారు.

# మతిలేని జగన్.. సిగ్గులేని బుగ్గన..!

- టీడీపీ పాలనలో ఆదాయం పెరిగి..అప్పులు తగ్గాయి
- వైసీపీ పాలన అంతా అప్పుల కుప్పే
- బడ్జెట్‌పై వైసీపీ నేతల పిచ్చి ప్రేలాపనలు
- నేడు రాబడి వైపు రాష్ట్రం అడుగులు
- ఇది వైసీపీ మూకలకు మింగుడు పడటంలేదు
- ఏపీలో పెట్టుబడులకు సిద్ధంగా పారిశ్రామిక వేత్తలు
- రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిరంతర కృషి
- చంద్రబాబు పాలనలో నాలుగు నెలల్లోనే రూ.60 వేల కోట్ల పెట్టుబడులు
- మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్



అమరావతి (చైతన్యరథం): ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై అందరూ ప్రశంసలు కురిపిస్తుంటే వైసీపీ అధినేత జగన్, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియాతో ఆమన మాట్లాడుతూ అమాయక చక్రవర్తుల్లా మాట్లాడితే ప్రజలు నమ్ముతారనుకోవడం వైసీపీ నేతల అవివేకమన్నారు.

**సిగ్గులేని మాటలు**

కాగ్ (కంప్ట్రోలర్ ఆడిట్ జనరల్) నివేదిక ప్రకారం గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఆరునెలల్లో దాదాపు రూ. 3,900 కోట్ల ఆదాయం పెరిగిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే అప్పులు తగ్గాయన్నారు. గత పాలనలో అప్పులు పెరగడమే కానీ ఏనాడూ తగ్గింది లేదన్నారు. ఇది అంతా బహిరంగంగానే ఆన్ లైన్‌లో చూసుకోవచ్చన్నారు. 24 వేల కోట్ల రూపాయల ఆదాయం ఎలా వస్తోందని వైసీపీ నేతలు పిచ్చి ప్రశ్నలు వేస్తున్నారు. నాలుగు నెలల్లో దాదాపు రూ. 4 వేలకోట్ల ఆదాయం తీసుకు రాగలిగిన ప్రభుత్వం మిగిలిన 8 నెలల్లో 24 వేల కోట్లు తీసుకురాలేదా అన్నారు. అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ఇచ్చేందు వరల్డ్ బ్యాంక్ ముందుకు వచ్చిందన్నారు.హడ్కో ద్వారా రూ. 12 వేల కోట్లు వస్తున్నాయన్నారు. మరోవైపు ఐటీ మంత్రి లోకేష్ అమెరికాలో కాళ్లు అరిగేలా తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకు వచ్చేందుకు కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా ఒక్క పారిశ్రామిక వేత్తతో మాట్లాడారా? ఏనాడైనా సెక్రటేరియేట్‌కు వచ్చారా? మళ్లీ సిగ్గులేకుండా పెట్టుబడులు, ఆదాయం, అప్పుల గురించి మాట్లాడుతున్నారని విజయకుమార్ దుయ్యబట్టారు.

**అధికారం ఉంటే ఒకలా..లేకుంటే మరోలా**

చంద్రబాబు కృషితో గోద్రెజ్ సంస్థ రాష్ట్రంలో రూ. 3000 కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. ఆ కంపెనీ తన ఉద్యోగస్తుల సంఖ్యను 15 వేలకు పెంచుతోంది. వీటితో పాటు అనేక పరిశ్రమలు ఏపీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్ర ఆదాయం పెరుగుతోంది. అప్పులు తెచ్చి మేనేజ్ చేయడం, చివరకు మద్యం, ప్రభుత్వ కార్యాలయాలను కూడా తాకట్టు పెట్టిన దిట్ట బుగ్గన మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. అమరావతిని శ్మశానం చేశారు. మూడు రాజధానుల పేరుతో వైజాగ్‌ను ముంచారు. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన మొదటి ఐదు నెలల్లో చేసిన పని రూ. 250 పింఛన్ పెంచడం, ఆటో డ్రైవర్లకు రూ. 10 వేలు ఇవ్వడం అంతే. అధికారంలో ఉంటే ఒకలా అధికారం పోతే మరోలా వ్యవహరించడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని విజయకుమార్ ధ్వజమెత్తారు.

**బడ్జెట్‌లో ఏ అప్పులు చూపిస్తారో తెలియదా..**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చెప్పినట్లు రూ. 1000 పింఛన్ పెంచి అందించింది. అన్న క్యాంటీన్‌లు పునఃప్రారంభించింది. దీపం 2 కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా మీరు మోసం చేస్తే మేము చెల్లించాం. చెప్పినట్లే తల్లికి వందనం కూడా ఇస్తాం. మీరు అమ్మఒడి ఎన్నిరోజులకు ఇచ్చారు. అధికారం చేపట్టిన 8 నెలల తరువాత ఇచ్చారు. రైతులకు దక్కాల్సిన ప్రయోజనాలను సకాలంలో ఇవ్వకుండా వారిని కూడా మోసగించారు. బడ్జెట్ లో ఏ అప్పులు చూపిస్తారో ఏ అప్పులు చూపించరో అది కూడా బుగ్గనకు తెలియకపోవడం శోచనీయం. ఆర్బీఐ ద్వారా తెచ్చిన అప్పులు, స్టేట్ గవర్నమెంట్ గ్యారెంటీ ద్వారా తెచ్చిన అప్పులను మాత్రమే మంత్రి పయ్యావుల బడ్జెట్‌లో చూపించారన్నారని విజయకుమార్ వివరించారు.

**అవన్నీ అప్పులు కావా?**

2023-24 లో మీరు చెల్లించాల్సిన ఫీజురియింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 3,400 కోట్లు ఉన్నాయి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన పీఎఫ్, మెడికల్ రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదు.. అది అప్పుకాదా? ఆరోగ్య శ్రీకి చెల్లించాల్సిన డబ్బులు బకాయి పెట్టి వెళ్లారు.. అది అప్పుకాదా? పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు, నాన్ గ్యారెంటీ రుణాలు, వివిధ కార్పొరేషన్‌ల ద్వారా ఏపీఎస్ఎఫ్సీలో డిపాజిట్లు చేయించిన డబ్బులు వాడేశారు.. ఇవన్నీ అప్పులు కాదా?. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుండి కూడా రూ.450 కోట్లు తీసుకుని వాడేశారు. ఉన్నత విద్యామండలి, ఇంటర్ మీడియట్ బోర్డు, నన్నయ్య యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ, జేఎన్టీయూ కాకినాడ..ఇలా దేన్నీ వదలకుండా ఏపీఎస్ఎఫ్సీలో డిపాజిట్ చేయించి పిల్లలు కట్టిన ఫీజులను కూడా వాడేశారు. ఇవన్నీ అప్పులు కాదా జగన్ రెడ్డీ? ఎప్పటికైనా ప్రభుత్వం ఈ డబ్బులు తిరిగి చెల్లించాలి కదా? చివరికి డ్వాక్రా మహిళలు దాచుకున్న డబ్బులను కూడా వాడుకున్నారు. మద్యం బాండ్లు, ఏపీ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, జెన్కో, ట్రాన్స్ కో ఉద్యోగుల పీఎఫ్ లు, నాబార్డ్ లోన్లు... దేన్నీ వదలకుండా అప్పులు చేసి మళ్లీ అప్పులు చేయలేదంటూ సుద్దపూసలమంటే జనాలు ఎలా నమ్ముతారు. జగన్ రెడ్డి, బుగ్గనతో పాటు అప్పటి ఆర్థికశాఖ ఉన్నతాధికారులు సత్యనారాయణ, రావత్ లే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మళ్లీ నేడు మీ అబద్ధాలతో మంచి జరుగుతున్న రాష్ట్రంలో విషం చిమ్ముతున్నారని విజయకుమార్ మండిపడ్డారు.

# సీఎం చంద్రబాబుతో కలిసి పనిచేయడం నా అదృష్టం

- నాయకులను తీర్చిదిద్దే ఫ్యాక్టరీ చంద్రబాబు
- బటన్ నొక్కడమే పరిపాలన కాదు
- వర్క్ షాప్‌లో చాలా విషయాలు నేర్చుకున్నాం
- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్



అమరావతి (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర ప్రగతి రథసారథి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన మార్క్ ఈ బడ్జెట్లో స్పష్టంగా కనిపించిందని, కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ చూస్తే ప్రతి ఒక్కరికి ఈ విషయం అవగతం అవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అసెంబ్లీలో మంగళవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్‌లో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నాయకులను సృష్టించే కర్మాగారం లాంటి సీఎం చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేయటం తన అదృష్టమన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఎన్నో విషయాలు తెలుసుకున్నానన్నారు. 2024-25 బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కలబోతగా బడ్జెట్ ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలు, అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇచ్చారని సుభాష్ పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సమతుల్యత పాటించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి' జై' కొడుతున్నారని, ఇది శుభ పరిణామం అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపకల్పన చేశారని మేధావులు విశ్లేషిస్తున్నారని, సామాన్య మధ్యతరగతి ప్రజల నుంచి, విద్యావంతుల వరకు అందరి ప్రయోజనాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉండటంపె సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవం స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి సుభాష్ తెలిపారు. నాడు ఒక్కో కుటుంబంలో ఒక ఉద్యోగి ఉండాలనే నినాదం నుంచి ఇప్పుడు ఒక్కో కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ను తయారు చేయాలనే నినాదం, దృఢ సంకల్పంతో ప్రభుత్వం వడివడిగా ముందుకు అడుగులు వేస్తోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, అవకాశాల కల్పన, సంపద సృష్టి, మౌలిక సదుపాయాలు, సహజ వనరులు, మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని, ఈ వనరులను, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను, అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటే భావితరాలకు స్వర్ణ యుగమే అని మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రగతి పున:ప్రారంభానికి తొలిమెట్టు**

గత ప్రభుత్వ చీకటి పాలనను అధిగమించి ప్రగతి పునః ప్రారంభనికి ఇది తొలిమెట్టుగా చెప్పుకోవచ్చు అన్నారు. గత జగన్ ప్రభుత్వం బటన్ నొక్కుడు కార్యక్రమం తప్ప అభివృద్ధి వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. లోప భూయిష్ట ఎక్సైజ్, ఇసుక విధానాలు, సహజ వనరుల దోపిడీ, అరాచక పాలనతో రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొట్టారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులు దారి మళ్లించి రాష్ట్ర భవిష్యత్తు ఆదాయాన్ని గణనీయంగా తగ్గించారని విమర్శించారు. స్థానిక సంస్థల నిధులు సైతం దారి మళ్ళించి, ముఖ్యమైన ప్రాజెక్టులు సైతం గాలికి వదిలేసారన్నారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల నిధులు దారి మళ్ళించి వారి పురోభివృద్ధికి ఆటంకం తొలగించారన్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌ను తీర్చిదిద్దిన తీరును మాటల్లో చెప్పలేమన్నారు. అంతకుమించి ప్రస్తుతం ఊహకు అందని రీతిలో ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని తీర్చిదిద్దుతారని మంత్రి సుభాష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**రాష్ట్రానికి పూర్వ వైభవం**

ముఖ్యంగా బడ్జెట్లో అన్నదాతకు అగ్ర తాంబూలం వేసి వ్యవసాయ రంగానికి ఊపిరి పోశారన్నారు. విద్యా, వైద్య రంగాలకు భారీ కేటాయింపులు చేశారన్నారు. అలాగే పరిశ్రమలు, వాణిజ్య రంగానికి రూ.3,127 కోట్లు కేటాయించడం పట్ల సీఎం చంద్రబాబుకు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు చెప్పారు. 2024 -25 బడ్జెట్లో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ అమలుకు భారీగా నిధులు కేటాయించడం పట్ల కూటమి ప్రభుత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకం కలిగిందన్నారు. గ్రేట్ విజనరీ, అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు మంత్రివర్గంలో తాను పనిచేయడం ఎంతో ఆత్మసంతృప్తి కలిగిస్తోందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్ది పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారని మంత్రి సుభాష్ కొనియాడారు.

**కూటమి ప్రభుత్వంపై పెరిగిన విశ్వాసం**

బీసీల అభివృద్ధి, సంక్షేమానికి రూ.39 వేల కోట్లు కేటాయించి బీసీల పట్ల సీఎం చంద్రబాబుకు ఉన్న ప్రేమను మరోసారి చాటి చెప్పారన్నారు. త్వరలోనే బీసీల రక్షణ చట్టం కూడా రూపుదిద్దుకుంటుందన్నారు. రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో డీఎస్సీకి సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశం కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు అమోఘమని మంత్రి సుభాష్ వ్యాఖ్యానించారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా సాగుతున్న కృషిలో భాగంగా రూ. 65 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని, ఆర్సెలార్ స్టీల్ సంస్థ రూ.1.4 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం కూడా శుభపరిణామం అన్నారు. ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో రూ.40వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు రావటం పట్ల మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రూపకల్పనలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగుతామని, కూటమి ప్రభుత్వంపై ప్రజా దీవెనలు ఇలాగే నిరంతరం కొనసాగాలని మంత్రి సుభాష్ కోరారు.

# రాష్ట్రంలో మరో 6 గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టులు

- ఫీజిబులిటీ స్టడీకి రూ.2.27 కోట్లు విడుదల
- ఏఏఐ ఆధ్వర్యంలో 9 అంశాలపై అధ్యయనం
- మంత్రి జనార్థన్‌రెడ్డి వెల్లడి



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మరో ఆరు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో భాగంగా.. ఆ ప్రాజెక్టుల సాధ్యా సాధ్యాల అధ్యయనం (ఫీజిబులిటీ స్టడీ) కోసం రూ.2.27 కోట్ల నిధులు విడుదల చేయను న్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని - అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలుల్లో ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రతిపాదిత ఎయిర్ పోర్టుల నిర్మాణంతో రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని, కార్గో సేవలను పెంచడం ద్వారా ప్రయాణికులకు మరింత విస్తృతంగా సేవలు అందించాలన్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధి సాధ్యాసాధ్యాలపై ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిందన్నారు. దీంతో ప్రతిపాదిత ఎయిర్ పోర్టుల అభివృద్ధికి తగిన భూమి గుర్తించి, నివేదికలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏఏఐ కోరింది. దీనికి సంబంధించి కుప్పంలో 1501 ఎకరాలు, నాగార్జున సాగర్ - 1670 ఎకరాలు, తాడేపల్లిగూడెం - 1123 ఎకరాలు, శ్రీకాకుళం - 1383 ఎకరాలు, తుని, అన్నవరం - 787 ఎకరాలు, ఒంగోలు - 657 ఎకరాల భూమి అందుబాటులో ఉన్నట్లు ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదిక అందించారని మంత్రి తెలిపారు.

అనంతరం ప్రతిపాదిత 6 గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుల సాధ్యాసాధ్యాలపై ప్రాథమికంగా 9 అంశాలకు సంబంధించి, ఏఏఐ ఆధ్వర్యంలో ఒక సాంకేతిక కమిటీ అధ్యయనం చేయనుందని మంత్రి తెలిపారు. ఈ అధ్యయనం కోసం ఒక్కో ఎయిర్ పోర్టుకు రూ. 37.87 లక్షలు ఖర్చు అవుతుందని.. మొత్తంగా 6 ఎయిర్ పోర్టులకు కలిపి దాదాపుగా రూ. 2.27 కోట్ల వ్యయం అవుతుందన్నారు.. ముఖ్యమంత్రి సూచనల మేరకు నిధులు కేటాయించినట్లు మంత్రి తెలియజేశారు. ఈ నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధిపై ఒక నిర్ణయానికి రానుంది. మరోవైపు ఇప్పటికే నెల్లూరు (దగదర్తి) ఎయిర్ పోర్టుకు సంబంధించి, తగిన భూమి కోసం ఏఏఐ అధ్యయనం చేసి, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. మొత్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో కీలకమైన 7 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మించాలన్న కల అతి త్వరలో సాకారం కావడం పట్ల మంత్రి జనార్ధన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

# వర్రా పోస్టుల వెనుక అవినాష్ రెడ్డి, భార్గవ్ రెడ్డి

*- రిమాండ్ రిపోర్టులో వెలుగులోకి కీలక అంశాలు*



కడప (చైతన్యరథం): జగన్ తల్లి వైఎస్ విజయలక్ష్మిపై అత్యంత ఘోరంగా పోస్టులు పెట్టే ధైర్యం.. జగన్ చెల్లెలు వైఎస్ షర్మిల పుట్టుకపై చర్చించేంత సాహసం..జగన్ దగ్గర జీతానికి పనిచేసే సామాన్య కార్యకర్తకు ఉంటుందా? కానీ వర్రా రవీంద్రారెడ్డి అనే వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వారిపై అలవోకగా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టారు. వైఎస్ కుటుంబం భరోసా ఉండటంతోనే వర్రా అంత ధైర్యంగా పోస్టులు పెట్టాడని తేలింది. జగన్ సతీమణి వైఎస్ భారతీ రెడ్డికి అనధికారిక పీఏగా చెలామణి అవుతున్న వర్రా వెనకుండి కథ నడిపించింది కడప ఎంపీ అవినాష్ రెడ్డేనని వెల్లడయింది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులకు సంబంధించి నమోదైన కేసులో ఇటీవల కడప పోలీసులు అరెస్ట్ చేసిన వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు బయటకు వచ్చాయి. వర్రా పోస్టుల వెనుక ఎంపీ అవినాష్ రెడ్డి, సజ్జల భార్గవ్ రెడ్డి ఉన్నారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు ప్రకటించారు. వర్రా రవీంద్ర రెడ్డిని మంగళవారం ఉదయం కడప రెండో అదనపు మెజిస్ట్రేట్ ముందు పోలీసులు ప్రవేశపెట్టారు. కోర్టు అతడికి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి రిమాండ్ రిపోర్టులో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి.

***ఐప్యాక్ కంటెంట్***

2020 నుంచి ఐప్యాక్ టీం కంటెంట్ ఇస్తే మాలాంటి వాళ్లు ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసేవాళ్లం. జగనే కావాలి, జగనన్న రావాలి యాప్‌లో పోస్టులు చేసేవాళ్ళం.ఎన్నికలకు ముందు నుంచి వైసీఎ కి వ్యతిరేకంగా టీవీ చానల్స్ డిబేట్లో మాట్లాడే వారిని లక్ష్యంగా చేసుకునే వాళ్ళం. ఆ నాయకులపైన, వారి కుటుంబ సభ్యులపైన వ్యక్తిగతంగా పోస్టులు పెట్టే వాళ్ళం. వైఎస్సార్ జిల్లా వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వివేక్ రెడ్డి సూచనల మేరకు పోస్టులు పెట్టే వాళ్ళం అని వర్రా చెప్పినట్లుగా రిమాండ్ రిపోర్టులో తెలిపారు.

***ఆ ముగ్గురే కీలకం***

2022లో సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా బాధ్యతలు తీసుకున్న తరువాత మరింత రెచ్చిపోయాం. మూడు రాజధానుల విషయంలో జడ్జిలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టాలని సజ్జల భార్గవరెడ్డి నన్ను బెదిరించాడు. 2023 నుంచి నా ఫేస్‌బుక్ ఐడీ పాస్‌వర్డ్ సజ్జల భార్గవరెడ్డి దగ్గర పెట్టుకొని అందులో పోస్టులు చేసేవాడు. 2023 జనవరిలో షర్మిల, సునీత, విజయమ్మకు వ్యతిరేకంగా అసభ్యకరమైన పోస్టులు పెట్టాం. ఆ పోస్టులు పెట్టాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి మాకు కంటెంట్ ఇచ్చారు. వీరిపై ఎలా పోస్టులు పెట్టాలనేది అవినాష్ రెడ్డి, రాఘవరెడ్డి చర్చించుకునేవారు. వీరి ప్రోద్బలంతోనే 2023 సెప్టెంబర్‌లో పవన్ కళ్యాణ్ మీద, వారి పిల్లలపైన అసభ్యకరమైన పోస్టులు పెట్టానని వర్రా రవీంద్రారెడ్డి పోలీసులకు తెలిపాడు. వైసీపీ సోషల్ మీడియాలో సజ్జల భార్గవ రెడ్డి, అర్జున్ రెడ్డి, సుమ రెడ్డి కీలకంగా వ్యవహరించేవారని వర్రా రవీంద్రా రెడ్డి రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు.

కాగా., రవీందర్ రెడ్డికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించడంతో ఆయనను పోలీసులు కడప సెంట్రల్ జైలుకు తరలించారు. అలాగే ఈ కేసులో అరెస్టయిన మరో ఇద్దరు నిందితులు ఉదయ్, సుబ్బారెడ్డిలకు 41 ఏ నోటీసులు ఇచ్చి పంపాలని పోలీసులను జడ్జి ఆదేశించారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా వర్రాపై కేసులు నమోదు అవుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, పీసీసీ చీఫ్ షర్మిల సహా కూటమి నేతలు, వారి కుటుంబ సభ్యులపై అసభ్య పోస్టులు పెట్టిన పాపం ఇప్పుడు వర్రాను వెంటాడుతోంది. ఇటీవల కడప చిన్నచౌక్ పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి తీసుకెళ్లినప్పుడు ఎంపీ అవినాష్‌రెడ్డి పోలీసులపై ఒత్తిడి తీసుకొచ్చి తప్పించారు. దీంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌తో పాటు చిన్నచౌక్ పోలీసు స్టేషన్ సీఐ తేజోమూర్తిపై వేటు పడిన విషయం తెలిసిందే.

***సజ్జల భార్గవ్‌పై లుక్‌అవుట్ నోటీసు***

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై కడప పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డి సహా మరికొందరిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 8న పులివెందులలో వర్రా రవీంద్రారెడ్డితో పాటు సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఏపీలో భార్గవ్ రెడ్డిపై ఇప్పటికే పలు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. విదేశాలకు పారిపోతారనే అనుమానంతో పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. వీరిద్దరి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి.



# తండాల్లో సమస్యలపై మంత్రితో ఎమ్మెల్యే జీవీ భేటీ

వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఎస్టీ కాలనీలు, తండాల్లో సమస్యల పరిష్కారాలు, అభివృద్ధి పనుల నిమిత్తం మంగళవారం రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమావేశమయ్యారు. ఎస్టీ కాలనీలు, తండాల్లో సమస్యలు పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి అధ్యక్షతన అసెంబ్లీ హాల్‌లో జరిగిన ఎన్డీయే శాసనసభా పక్షం ప్రజాప్రతినిధుల భేటీ అనంతరం మంత్రితో సమావేశమై పలు అంశాలపై ఆయన చర్చించారు. ముందుగా మంత్రివర్గంలో కీలక బాధ్యతలు దక్కించుకున్నందుకు అభినందనలు తెలియచేస్తూ వినుకొండ నియోజకవర్గం పరిధిలోని ఎస్టీ కాలనీలు, తండాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. కేంద్రం ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా కూడా తమ నియోజవర్గం పరిధిలోని వారికి ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రహదార్లు, మంచినీరు, గృహ నిర్మాణం, విద్యుత్, మహిళా సాధికారిత, స్వయం ఉపాధి తదితరాంశాల్లో చొరవ చూపాలని కోరారు. గ్రామ పంచాయతీలకు సాధారణంగా కేటాయిస్తున్న నిధులకు తోడు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాల్సిన అవసరముందని మంత్రి సుధారాణికి ఎమ్మెల్యే జీవీ విజ్ఞప్తి చేశారు.



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశ మందిరంలో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి పాల్గొన్న రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత

# బడ్జెట్‌లో నెల్లూరు జిల్లాకు తగిన న్యాయం జరిగింది

- హర్షం వ్యక్తం చేసిన నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి



కోవూరు (చైతన్యరథం) : 2024- 25 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించడం అభినందనీయమని నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు. 2024 - 25 సంవత్సరానికి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నెల్లూరు జిల్లాకు అధిక నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఇరిగేషన్ శాఖకు నేడు కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారు. రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టుల అభివృద్ధికి నిధులు కేటాయింపు చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు కోసం మొత్తం రూ.880 కోట్లు కేటాయించగా, అందులో ఈ ప్రాజక్టు పరిధిలోని నెల్లూరు, తిరుపతి జిల్లాలకు రూ.422 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. సోమశిల ప్రాజెక్టు కొరకు రూ.210 కోట్లు, పెన్నార్ డెల్టా కెనాల్ సిస్టమ్ అభివృద్ధి కొరకు రూ.33.42 కోట్లు, సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్ కు రూ.66 కోట్లు, కండలేరు లిఫ్ట్ కెనాల్ కు రూ.11 కోట్లు, కనుపూరు కెనాల్‌కు రూ. 7 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రజాక్టుకు రూ.393 కోట్లు కేటాయించడం వలన జిల్లాలోని మెట్ట ప్రాంతం రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. మొత్తం మీద గతములో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఈ బడ్జెట్ లో భారీగా నిధులు దక్కాయన్నారు.

# సామాన్యులకు భరోసా సీఎం సహాయ నిధి

- రూ. 10 లక్షల సీఎం సహాయనిధి చెక్ అందజేసిన మంత్రి మండిపల్లి



అమరావతి (చైతన్యరథం): వైద్య సేవలలో సామాన్యులకు ఆరోగ్య భద్రత, భరోసాగా సీఎం సహాయనిధి అందగా నిలుస్తుందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అన్నమయ్య జిల్లా రెడ్డివారి పల్లె గ్రామానికి చెందిన సందూరి హేమనందా అనారోగ్యం బారినపడి ప్రయివేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయనిధికి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కార్యాలయం నుండి ముందస్తు ఆరోగ్య సేవల నిమిత్తం దరఖాస్తు చేసుకోగా మంత్రి చొరవతో రూ. 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. అందుకు సంబంధించిన చెక్కును రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళవారం సచివాలయంలోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబసభ్యులకు అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దిరెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

- అసెంబ్లీకి వెళ్లడానికి తీరుబాటు లేని వ్యక్తికి పదవులు ఎందుకు?
- ప్రశ్నించిన టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్




చిత్తూరు (చైతన్యరథం) : పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తక్షణం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, ఎమ్మెల్యేగా అన్ని వసతులు పొందుతూ... శాసనసభకు వెళ్లి ప్రజల సమస్యను ప్రస్తావించడానికి తీరుబాటలేని వ్యక్తికి ఎమ్మెల్యే పదవి ఎందుకు? అని టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ప్రశ్నించారు. మీరు రాజీనామా చేస్తే శాసనసభకు వెళ్లి ప్రజల పక్షాన ప్రశ్నించేటువంటి తీరుబాటు ఉన్న వ్యక్తి ఈ స్థానంలోకి వచ్చే అవకాశం మరొకరికి ఉంటుందన్నారు. కేవలం అధికారం ఉన్నప్పుడు మాత్రమే శాసనసభకు వెళ్ళడం తన హంగామా, ఆర్భాటం చూపించడం ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత శాసనసభలోకి వెళ్లడం అనేది సభ్యుడి ప్రథమ కర్తవ్యమని, ప్రతిపక్షహోదా ఇవ్వలేదని, మైక్ ఇవ్వలేదని, నాకు నమస్కారం పెట్టలేదంటూ కుంటిసాకులు చెప్పడం బాధాకరమన్నారు. శాసనసభకు వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించాల్సినా వైసీపీ నాయకులు అసెంబ్లీకి డుమ్మా కొట్టడం దురదృష్టకరమని, శాసనసభ్యుడిగా అనేక వసతులు పొందుతూ కూడా ఇంట్లో కూర్చోడం దారుణమన్నారు. 151 మంది శాసనసభ్యులు ఉన్నప్పుడు అసెంబ్లీకి రావటం అనేది గొప్ప విషయం కాదని, సంఖ్య బలంతో సంబంధం లేకుండా ప్రజలు ఇచ్చిన తీర్పుని గౌరవించి శాసనసభలోకి రావడం అనేది ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వాళ్ల నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కుంటి సాకులు చూపుతూ అసెంబ్లీకి రాకుండా పారిపోతున్నారని, తనకు ప్రతిపక్ష హోదా కావాలని తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి హైకోర్టుకు వెళ్లడం విచిత్రంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై చర్చించే దమ్ముంటే శాసన సభకు వైసీపీ నాయకులు రావాలని సప్తగిరి ప్రసాద్ సవాల్ చేశారు.

# వీధి కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

- అండగా ఉంటానని భరోసా



జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు, మోడల్ కాలనీలో బాలతొట్టి గోపాలరావు, నాగరాణీల దంపతుల రెండేళ్ల బాలుడు ఆరుబయట ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు దాడి చేసి చంపేశాయి. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగళవారం బాలుడి భౌతికదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుక్కల దాడిలో బాలుడు చనిపోవడం బాధాకరమని, వీధి కుక్కల విషయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. మున్సిపాలిటీలో కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఈ ఘటనను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని శ్రీరాం తాతయ్య వారికి భరోసా కల్పించారు.

# అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరగాలి

- చింతలపూడి ఎత్తిపోతల పథకంపై అసెంబ్లీలో తొలిప్రశ్న అడగబోతున్నా
- మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని, ముఖ్యమంత్రి సీఎం నారా చంద్రబాబునాయుడు మాకు ఇదే విషయంపై దిశానిర్దేశం చేశారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. బుధవారం నాడు ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభం సందర్భంగా తను తొలి ప్రశ్నను అడుగుతున్నట్లు స్పష్టం చేశారు. మైలవరం నియోజకవర్గంతో పాటు మూడు జిల్లాలకు సాగునీటి వరప్రదాయిని అయిన చింతలపూడి ఎత్తిపోతల పథకం గురించి ప్రశ్నించనున్నట్లు పేర్కొన్నారు. అసెంబ్లీ అంటే బూతులు మాట్లాడటం కాదన్నారు. ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు శాసనసభ్యులందరికీ తొలిమాటగా చెప్పారన్నారు. ప్రతి శాసనసభ్యుడు ఈ రాష్ట్రానికి తన ప్రత్యేకతను చూపించే విధంగా హుందాగా వ్యవహరించాలని సీఎం ఎన్నో విలువైన విషయాలు నేర్పించారన్నారు. పీఎస్ఆర్ సంస్థతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా బడ్జెట్, ఫైనాన్స్ గురించి పలు అంశాలను ఏ విధంగా అర్థం చేసుకోవాలో స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్ మీద సమగ్రమైన అవగాహన కల్పించారని వెల్లడించారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లెజిస్లేటివ్ వ్యవహారాలపై సమగ్ర అవగాహన కల్పించారని పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభలో నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం ఉంటే అర్థవంతమైన చర్చలు జరిగేయన్నారు. వాళ్ళు రాకపోవడం దురదృష్టకరమన్నారు. బాధ్యత కలిగిన దేశ పౌరులుగా, బాధ్యత కలిగిన శాసనసభ్యులుగా ప్రతిపక్ష శాసనసభ్యులు కూడా అర్థమంతమైన చర్చలు జరిపి వారి నియోజకవర్గ అభివృద్ధికి, ఆయా ప్రాంతాల్లో ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు విజ్ఞప్తి చేశారు.

# బీసీ సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చిన కూటమి ప్రభుత్వం

◆ రాష్ట్ర బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ అధినేతల చిత్రపటాలకు పాలాభిషేకం



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి రూ.39007 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తూ మంగళవారం గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా బీసీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... "2024-25 బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.39,007 కోట్లు కేటాయించడంపై బీసీ సామాజికవర్గం కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచిందని, తెలుగుదేశంపార్టీ అంటేనే బీసీల పార్టీ అని వ్యాఖ్యానించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సైతం లోటు బడ్జెట్లో కూడా బీసీ సంక్షేమానికి అధిక నిధులు ఖర్చు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల్లోనే కార్పొరేషన్ పదవులకు చైర్మన్లను నియమించడమే కాకుండా బీసీ కార్పొరేషన్‌కి నిధులు కూడా కేటాయించి చంద్రబాబునాయుడు బీసీల పక్షపాతి అని నిరూపించుకున్నారని అన్నారు. వైసీపీ హయాంలో నిధులు, విధులు లేని 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా చిల్లిగవ్వ కూడా నిధులు కేటాయించకుండా ద్రోహం చేశారని అన్నారు. బీసీల అణచివేతే లక్ష్యంగా జగన్ రెడ్డి పరిపాలన సాగిందని, దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు తప్ప వైసీపీ హయాంలో బీసీలకు ఒరిగిందేంటి? అని వేములకొండ శ్రీనివాస్ ప్రశ్నించారు. గత వైసీపీ పాలనలో జగన్ రెడ్డి ప్రతి రోజు బీసీలను ఉద్ధరించేశా, వారి జీవితాలు మార్చేశా అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని, ఐదేళ్ల పాలనలో రూ.75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి బీసీ సాధికారితను మంటగలిపారని మండిపడ్డారు. ఆదరణ పథకాన్ని రద్దు చేసి పరికరాలు తుప్పు పట్టించారు. లబ్దిదారుల 10 శాతం సొమ్ము స్వాహా చేశారు. బీసీలకు విదేశీ విద్య, పెళ్లి కానుకలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, రద్దు చేశారు. బీసీ భవనాలను నిలిపేశారు. 26 మంది బీసీ నేతల్ని హత్య చేశారు. 650 మందిపై తప్పుడు కేసులు, 2500 మందిపై దాడులకు పాల్పడ్డారు. బీసీల బాంధవుడు చంద్రబాబు అని... బీసీ సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమని అన్నారు. బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తోంది ఒక్క తెలుగుదేశం మాత్రమే అని అన్నారు.. బీసీ సంక్షేమానికి చరిత్రలో ఎన్నడూ లేనంతగా నిధులు కేటాయించడంపై బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

### అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్న చంద్రబాబు : కంచర్ల శివరామయ్య

అభివృద్ధి, సంక్షేమాలకు వారధిగా రాష్ట్ర బడ్జెట్ ఉందని జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలా బడ్జెట్ ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని... వైసీపీ ప్రభుత్వ చేతగాని పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలతో అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా బాధ్యతాయుతంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గద్దె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గోళ్ళ ప్రభాకర్, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ సురేష్, జిల్లా బీసీ విభాగం కార్యదర్శి గొడుగు శంకర్, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు, జిల్లా మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి పినపాటి వెంకట శివ వకుళాదేవి, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి కె.ఎమ్.ఈ హుస్సేన్, రాష్ట్ర టీఎన్టీయూసీ నాయకులు పుల్లా సుందరాంబాబు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ చిన్న బాజీ, జిల్లా కార్యదర్శి పాటిబండ్ల బలరాం, నాయుడు మధు, ముప్పాళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధికి ప్రతిబింబం రాష్ట్ర బడ్జెట్

◆ ఏపీ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణరావు స్పష్టీకరణ



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం 2024 - 25 రెవెన్యూ వ్యయం రూ.2.34 లక్షల కోట్ల అంచనాతో ప్రవేశపెట్టిన ఏపీ వార్షిక బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై స్పందిస్తూ మంగళవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్లో జలవనరుల రంగానికి రూ.16,705 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి 16,739 కోట్లు, వ్యవసాయ రంగానికి మొత్తం రూ.43,422 కోట్లు కేటాయించటం అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు అయ్యిందన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఈ ప్రాజెక్టును ఎన్డీయే కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడమే కాకుండా ప్రాజెక్ట్ కోసం రూ.55,548 కోట్ల నిధులను సాంకేతిక కమిటీ ఆమోదించిందని, పోలవరం ప్రాజెక్టులో గత వైసీపీ ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన డయాఫ్రం వాల్ స్థానంలో 1,396 మీటర్ల పొడవుతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని ప్రతిపాదించి దీని నిర్మాణానికి సన్నాహక పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడో జోన్‌లోని 2.10 లక్షల ఎకరాలకు గోదావరి జలాలను తీసుకువివచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకం యొక్క బ్యాలెన్స్ పనులను ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగిందని ఆళ్ళ పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ ఉచిత విద్యుత్‌కు రూ.7,241 కోట్లు, ఉపాధి హామీ అనుసంధానానికి రూ.5,150 కోట్లు, ఎన్టీఆర్ జలసిరికిరూ.50 కోట్లు కేటాయించడం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘానికి ఎంతో ఉపయోగకరమన్నారు. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక వ్యవస్థను పునర్ నిర్మించటం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశదిశ నిర్దేశంతో ఈ సవాళ్ళను అధిగమించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.



# రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడంలో కీలక పాత్ర పోషిస్తా

◆ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు రాబట్టడంలో కీలకపాత్ర పోషించాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్‌కు సిఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సూచించారు. మంగళవారం ఉండవల్లిలోని వారి నివాసంలో డేగల ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ లు పదవులను బాధ్యతగా భావించి పనిచేయాలని సూచించారు. పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలతో పెద్ద పరిశ్రమలను తీసుకురావచ్చును పేర్కొన్నారు. నాకు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తానన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల సమన్వయంతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని ప్రభాకర్ పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్ విజన్ కు అనుగుణంగా లక్ష్యాలను చేరుకుంటామని డేగల ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఇది బీసీల ప్రభుత్వమని మరోసారి నిరూపితమైంది

◆ బీసీ సంక్షేమానికి రూ.39 వేల కోట్ల కేటాయింపు సంతోషకరం

◆ టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధానకార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి స్పష్టీకరణ



విజయవాడ (చైతన్యరథం): బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో నిన్నటి బడ్జెట్ కేటాయింపులే ప్రత్యక్ష నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా రంజక బడ్జెట్ చూసి జగన్ రెడ్డికి, వారి మాఫియాకు మైండ్ బ్లాక్ అయినట్లుందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. బీసీల సంక్షేమం కోసం ఏకంగా రూ.39 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపులు సంతోషాన్నిచ్చాయి. బీసీల పట్ల ఇంత స్థాయిలో ప్రేమాభిమానాలు చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అభినందనలు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం ప్రభుత్వం ఆది నుండి అండగా నిలుస్తోంది. గతంలో లోటు బడ్జెట్, ఆర్థిక సమస్యలు, రాజధాని లేని పరిస్థితుల్లో కూడా వేల కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిపి బీసీలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకు మాత్రమే దక్కుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల్లోనే కార్పొరేషన్లు ప్రకటించడమే కాకుండా బడ్జెట్ కేటాయించడం శుభపరిణామన్నారు. బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడవాలని ప్రకటించి ఆ దిశగా అడుగులు వేస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనన్నారు. గతంలో జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనంతా బీసీలను దగా చేయడంతోనే సరిపోయింది. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశానని హడావుడి చేసినా.. బడ్జెట్ కేటాయింపులు మాత్రం లేవు. చివరికి గతంలో తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన బీసీ కార్పొరేషన్ రుణాలను సైతం దారి మళ్లించారు. బ్యాంకుల్లో ఉన్న నిధుల్ని కూడా కొల్లగొట్టారు. చివరికి బీసీలపై దాడులు, దౌర్జన్యాలతో అణచివేతలకు ప్రయత్నించారు. బీసీల పాలిట ఇంతటి అభిమానం చాటుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు బీసీలంతా వెన్నంటే నిలవాలని వీరంకి వెంకట గురుమూర్తి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ అధికారి ప్రతినిధి పసల దామాస్, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి కత్తుల మణికంఠ, కృష్ణాజిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ శౌంరి శివరాం ప్రసాద్ గౌడ్, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున్ పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదుపై కన్నా నాగరాజు అవగాహన

సత్తెనపల్లి (చైతన్యరథం): టీడీపీ సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని నియోజకవర్గ టీడీపీ నేత కన్నా నాగరాజు వ్యాఖ్యానించారు. నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు మంగళవారం సత్తెనపల్లి మండలం, వెన్నదేవి గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. మండల పార్టీ నాయకులతో కలిసి సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఆయన... పలువురికి డిజిటల్ సభ్యత్వాలు అందజేశారు. రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని, ఎవరైనా సహజ మరణం పొందితే మట్టి ఖర్చుల కింద రూ.10వేలు అందించడం జరుగుతోందన్నారు. అలాగే కార్యకర్తల పిల్లల, చదువులకు, వైద్యానికి కావాల్సిన సాయం అందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ టీడీపీ సభ్యత్వ కార్డును తీసుకోవాలని కన్నా నాగరాజు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



